12. దర్శనీయ ప్రదేశాలు

- మనదేశంలో హైదరాబాద్, తిరుపతి, బెంగుళూరు, ఢిల్లీ, ఊటి, శ్రీనగర్, వారణాసి, మౌంట్ ఆబూ, సిమ్లా ప్రదేశాలు ముఖ్యమైన దర్శనీయ ప్రదేశాలు.
- చారిత్రక ప్రాముఖ్యంగల నగరాల్లో హైదరాబాద్ ఒకటి. చార్మినార్, సాలార్‌జంగ్ మ్యూజియం, పబ్లిక్ గార్డెన్స్, అసెంబ్లీ భవనం, బిర్లా మందిరం, ట్యాంక్ బండ్ మొ।। ప్రముఖ దర్శనీయ ప్రాంతాలు హైదరాబాద్ లో ఉన్నాయి.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూరు జిల్లాలో ఉన్న తిరుపతి భారతదేశ ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటి. శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం పవిత్రమైన తిరుమల కొండ శిఖరాగ్రం పై ఉంది.
- బెంగళూరు కర్ణాటక రాష్ట్ర రాజధాని నగరం. లాల్‌బాగ్, విశ్వేశ్వరయ్య మ్యూజియం, ఆర్ట్ గ్యాలరీ, అసెంబ్లీ భవనం మొ।। ప్రముఖ ప్రదేశాలు బెంగళూర్‌లో ఉన్నాయి.
- ఢిల్లీ భారతదేశ రాజధాని నగరం. ఇది యమునా నది కుడిఒడ్డున ఉంది. అతిపెద్ద వాణిజ్య రవాణా కేంద్రాల్లో ఢిల్లీ ఒకటి. పార్లమెంటు భవనం, రాష్ట్రపతి భవనం, సెక్రటరీయట్, ఇండియా గేట్, నేషనల్ మ్యూజియం, నేషనల్ గ్యాలరీ, ఎర్రకోట, జుమ్మా మసీదు, కుతుబ్ మీనార్, లోటస్ టెంపుల్, మొగల్ గార్డెన్స్‌లు దర్శనీయ ప్రదేశాలు.
- 'ఊటీ' తమిళనాడు రాష్ట్రంలో నీలగిరి కొండల్లో ఉంది. ఇది దక్షిణ భారతదేశం లోని ముఖ్యమైన వేసవి విశ్రాంతి స్థావరం. బొటానికల్ గార్టెన్స్, కలహట్టి జలపాతం ఊటిలోని దర్శనీయ ప్రదేశాలు. 'వినోద పర్యాటన' ఊటిలోని ప్రధాన పరిశ్రమ.
- జమ్ము–కాశ్మీర్ రాష్ట్ర వేసవి రాజధాని శ్రీనగర్. ఇది అందమైన, ఆకర్షణీయమైన కాశ్మీర్ లోయలో ఉంది. శ్రీనగర్ ప్రపంచప్రసిద్ధి చెందిన విహార స్థలాల్లోకెల్లా ''భూలోకస్వర్గం'గా ప్రఖ్యాతి గాంచింది. జుమ్మా , హుజ్రత్ బల్ మసీదులు, శంకరా చార్య కొండ శిఖరం పై ఉన్న శివాలయం, హరి పర్బత్ కొండ, దాల్‌సరస్సు, ఫ్లోటింగ్ గార్డెన్స్, ప్రఖ్యాత మొగల్ గార్టెన్స్ ఇక్కడి దర్శనీయ ప్రాంతాలు.
- హిందువులకు పవిత్రమైన నగరం 'వారణాసి,'ఇది ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో ఉంది. ఇక్కడి 'విశ్వనాథ ఆలయం' చాలా ప్రసిద్ధి చెందింది. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఇక్కడే ఉంది.

4 మార్కుల ప్రశ్నలు

1. **హైదరాబాద్ చారిత్రక ప్రాముఖ్యాన్ని వివరించండి.**

ఎ) హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని.

బి) కుతుబ్‌షాహీ వంశస్థులు, నైజం ప్రభువులు దీన్ని పరిపాలించారు.

సి) హైదరాబాద్, సికింద్రాబాద్‌లు జంట నగరాలు.

డి) చార్మినార్, గోల్కొండ కోట, సాలార్‌జంగ్ మ్యూజియం, మక్కా మసీదు, నిజాం ప్రభువు నివాస స్థలం ఈ నగర ప్రాముఖ్యాన్ని చాటిచెపుతాయి.

ఇ) అసెంబ్లీ భవనం, పబ్లిక్ గార్డెన్స్, గండిపేట, నెహ్రూ జంతు ప్రదర్శన శాల, బిర్లా మందిర్, నక్షత్రశాల మొ।। దర్శనీయ ప్రాంతాలు.

ఎఫ్) ఇక్రిసాట్, ప్రాగాటూల్స్, ఐ.డి.పి.యల్, భారత్ హెవీ ఎలక్ట్రికల్ సంస్థ, డి,ఆర్.డి.యల్, భూగర్భ శాస్త్ర సంస్థలు, ప్రముఖ పరిశ్రమలు ఇక్కడ ఉన్నాయి.

2. శ్రీనగర్ సహజ సౌందర్యాలేవి?

1. శ్రీనగర్ జమ్మూ – కాశ్మీర్, వేసవి రాజధాని
2. ఇది జీలం నది ఒడ్డున ఉంది.
3. కాశ్మీర్ లోయలు, దాల్ సరస్సు, నీటిలో తేలే ఉద్యానవనాలు, జుమ్మా మసీదు, హజ్రత్‌జల్ మసీదు, శంకరాచార్య కొండపై ఉన్న శివాలయం దర్శనీయమైన సౌందర్యాలు
4. శ్రీనగర్ ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన విహార స్థలం
5. సుందరమైన పర్వతాలు, ఆకర్షణీయమైన దృశ్యాలు, ప్రకృతి సిద్ధమైన అందాలతో 'భూలోక స్వర్గం' గా పేరెన్నికగన్న నగరం 'శ్రీనగర్'.

3. ఢిల్లీ నగర ప్రాముఖ్యాన్ని వర్ణించండి.

1. ఢిల్లీ భారతదేశ రాజధాని నగరం. ఇది యమునానది ఒడ్డున ఉంది. ఘన చరిత్ర కలిగిన నగరం.
2. పార్లమెంటు భవనం, రాష్ట్రపతి భవనం, సెక్రటేరియట్, ఇండియాగేట్ మొ।। అనేక ఆధునిక భవనాలు న్యూఢిల్లీలో ఉన్నాయి.
3. నేషనల్ మ్యూజియం, నేషనల్ గ్యాలరీ, ఎర్రకోట, జుమ్మా మసీదు, కుతుబ్‌మీనార్, లోటస్ టెంపుల్, మొగల్ గార్డెన్స్ దర్శినీయ ప్రదేశాలు.
4. శాస్త్ర విజ్ఞానం, వైద్య, సాంకేతిక, రక్షణ, ఆర్థిక, సాంఘిక సంబంధమైన జాతీయ పరిశోధనా సంస్థలు ఢిల్లీలో నెలకొన్నాయి.
5. జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం, ఢిల్లీ విశ్వవిద్యాలయం జామియా, ఇందిరా గాంధీ జాతీయ విశ్వవిద్యాలయాలు ఢిల్లీలో ఉన్నాయి.

బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. కేంద్ర పోలీసు శిక్షణ కళాశాల, బ్రహ్మకుమారీ ఆధ్యాత్మిక కేంద్రం ఉన్న రాష్ట్రం

ఎ) రాజస్థాన్ బి) ఉత్తర్ ప్రదేశ్ సి) ఆంధ్రప్రదేశ్ డి) గుజరాత్

2. **బనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఎక్కడ ఉంది.**

ఎ) రాజస్థాన్ బి) సిమ్లా సి) వారణాసి డి) ఊటి

3. **ఇండియన్ బొటానికల్ గార్డెన్స్ ఉన్న ప్రాంతం**

ఎ) సిమ్లా బి) శ్రీనగర్ సి) ఊటీ డి) కేరళ

4. **విశ్వ నాగరిక (కాస్మా పాలిటన్) నగరం**

ఎ) ఢిల్లీ బి) హైదరాబాద్ సి) బెంగళూర్ డి) కేరళ

5. **హిందూస్థాన్ ఫోటో ఫిల్మ్ తయారీ పరిశ్రమ ఎక్కడ ఉంది.**

ఎ) ఊటి బి) బెంగుళూరు సి) వారణాసి డి) శ్రీనగర్

6. **దిల్వారా జైన దేవాలయం ఉన్న ప్రాంతం**

ఎ) మౌంట్ ఆబూ బి) హిమాచల్ ప్రదేశ్ సి) గుజరాత్ డి) తిరువనంతపురం

7. **తిరుపతి పుణ్యక్షేత్రం ఉన్న కొండలు**

ఎ) సహ్యాద్రి బి) నీలగిరి సి) శేషాచలం డి) నల్లమల

8. **భూలోక స్వర్గంగా పేర్కొంచింది.**

ఎ) ఢిల్లీ బి) శ్రీనగర్ సి) ఆగ్రా డి) బెంగుళూర్

జవాబులు

1.ఎ 2.సి 3.సి 4.ఎ 5.ఎ 6.ఎ 7.సి 8.బి

ఖాళీలను పూరించండి

1. కాఫీ, తేయాకు తోటలకు ప్రసిద్ధి చెందిన కొండలు .....
2. 'కలహట్టి జలపాతం' ..... లో ఉంది.
3. 'భూలోక స్వర్గం'గా ప్రఖ్యాతి గాంచింది.....
4. పురాతన కాలం నుంచి హిందువులకు పవిత్రమైన నగరం .....
5. విశ్వనాగరిక (కాస్మాపాలిటన్) నగరం.....
6. దిల్వారా దేవాలయం ..... లో ఉంది.
7. గోల్కొండ కోట ..... సుల్తానుల ఘనతను సూచిస్తుంది.
8. ఊటీని ..... అని వ్యవహరిస్తారు.
9. సిమ్లా ..... రాష్ట్ర రాజధాని
10. న్యూఢిల్లీ ..... నది ఒడ్డున ఉంది.

జవాబులు

1. నీలగిరి కొండలు 2. ఊటీ 3. శ్రీనగర్ 4. వారణాసి 5. ఢిల్లీ 6. మౌంటు ఆబూ
7. కుతుబ్‌షాలీ 8. ఉదక మండలం 9. హిమాచల్ ప్రదేశ్ 10) యమునా

జతపరచండి

గ్రూప్ – ఎ			గ్రూప్ – బి
1. సాలార్‌జంగ్ మ్యూజియం	( )	ఎ.	ఢిల్లీ
2. శ్రీకృష్ణ దేవరాయలు	( )	బి.	ఊటి
3. భారత వైజ్ఞానిక సంస్థ	( )	సి.	మౌంటు ఆబూ
4. ఎర్ర కోట	( )	డి.	వారణాసి
5. హిందుస్థాన్ ఫోటో ఫిల్మ్	( )	ఇ.	బెంగళూర్
		ఎఫ్.	హైదరాబాద్
		జి.	తిరుపతి


జవాబులు

1.ఎఫ్ 2.జి 3.ఇ 4.ఎ 5.బి

గ్రూప్ – బి			
1. జమ్ము – కాశ్మీర్ విశ్వవిద్యాలయం	( )	ఎ.	ఢిల్లీ
2. కేంద్ర పోలీస్ శిక్షణా కళాశాల	( )	బి.	బెంగుళూర్
3. కుతుబ్ మీనార్	( )	సి.	ఊటి
4. ఎలక్ట్రానిక్ పరిశ్రమ	( )	డి.	తిరిపతి
5. ఇండియన్ బొటానికల్ గార్డెన్స్	( )	ఇ.	హైదరాబాద్
		ఎఫ్.	మౌంట్ ఆబూ
		జి.	శ్రీనగర్

జవాబులు

1.జి 2.ఎఫ్ 3.ఎ 4.బి 5.సి


భారతదేశము
దర్శనీయ క్షేత్రాలు
శ్రీనగర్
సిమ్లా
ముస్సోరి
ఢిల్లీ
జైపూర్
ఆగ్రా
మౌంట్ ఆబూ
వారణాసి
పాట్నా
గయ
అహ్మదాబాద్
భోపాల్
కోల్‌కత
ఔరంగాబాద్
ముంబాయి
పూణె
భువనేశ్వర్
హైద్రాబాద్
అరేబియా సముద్రము
బంగాళాఖాతము
తిరుపతి
బెంగుళూరు
మైసూరు
చెన్నై
ఊటి
తంజావూరు
మధురై
రామేశ్వరం
శ్రీలంక
లక్షదీవులు
మినికాయ్
అండమాన్
నికోబార్ దీవులు

హిందూ మహాసముద్రము